క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్యసమావేశం

మాగనూర్: మండల సరసభ్య సమావేశం ఈ నెల 17న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శశికళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించనున్న సమావేశానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికతో హాజరు కావాలని, అలాగే మండలస్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు హాజరు కావాలని తెలిపారు.

లింగ హోన్నయ్య తాత రథోత్సవం



కృష్ణా: మండల పరిధిలోని గుడెబల్లూర్‌లో శ్రీ లింగహోన్నయ్య తాత ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం వందలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన ధార్మిక సమావేశంలో నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి భక్తిసందేశాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ మహదేవమ్మ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేష్, సిద్రాంరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మక్తల్: పట్టణంలోని ఐదోవార్డుకు చెందిన బుడగ జంగం రామలింగం ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు.. మంగళవారం కుటుంబ సభ్యులు మహదేవమ్మకు రూ. 10వేలు ఆర్థిక సాయంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అందజేశారు. వారికి అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. కౌన్సిలర్ మొగులప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు



మరికల్: సంక్రాంతి సందర్భంగా మండల వికాస ఆధ్వర్యంలో మండలంలోని డ్రైవర్లకు సోమవారం ట్రాక్టర్ రివర్స్‌గేర్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జెడ్పీవైస్‌చైర్‌పర్సన్ సురేఖ ప్రారంభించారు. అలాగే పెద్దచింతకుంట, జిన్నారం, మాధవరం గ్రామాల్లో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన డ్రైవర్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సూర్యమోహన్, రవి, రాజేష్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణయ్య, హరీష్, రామకృష్ణ, రాములు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పందెం స్థావరంపై దాడులు

ఊట్కూర్: మండలంలోని కొత్తపల్లిలో కోళ్లపందెం స్థావరంపై మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐగోకరి తెలిపారు. వారి వద్దనుంచి 5కోడి పుంజులు, 6సెల్ ఫోన్‌లు, రెండు బైక్‌లు, రూ.2,360లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా మడివాళ్ల మాచయ్య జయంతి

అమరచింత: పట్టణంలో రజకుల కుల దైవమైన మడివాళ్ల మాచయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహన్ని పల్లకీలో పట్టణ పురవీధు గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని మాచయ్య ఆలయంలో ఘనంగా పూజలు చేశారు. భక్తులకు అన్నదానంతో పాటు తీర్థప్రసాదాలను అందించారు. ఈమేరకు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం రోజున తమ ఆరాధ్య దైవమైన మడివాళ్ళ మాచయ్య జయంతిని క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సుతారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సవరన్న, కోరిశ్రీనివాసులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.





మద్దూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



మరికల్‌లో

వైభవంగా సంక్రాంతి వేడుకలు



మక్తల్‌లో ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు

మక్తల్: మూడు రోజుల సంక్రాంతి వేడుక పట్టణంలోనిప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం తెల్లవారుజామునే ఇంటి ముంగిళ్లలో కళ్లాపి చల్లి చక్కటి చుక్కల ముగ్గులు వేసి రంగులను అద్దారు. పండుగ విశిష్టతతో పాటు వివిధ రకాల అంశాలను జోడిస్తూ రంగోలి వేశారు. మహిళలు, పిల్లలతో కలిసి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వల్లభాపురం పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకొని పవిత్ర కష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

కోస్గి: సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని సోమవారం ఏకో ఫ్రెండ్లీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాలిపటాల ఎగరవేత పోటీలు, మహిళలు, యువతులకు ఆన్‌లైన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే మండలంలోని మహిళలు, చిన్నారులు తమ ఇంటి ముంగిట పండగను ఆహ్వానిస్తూ రంగు రంగుల ముగ్గులను వేశారు. మహిళలు వేకువజాము నుంచే ఇంటి ముంగిట కల్లాపి చల్లి వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేస్తూ పండగ సంబరాలు నిర్వహించారు. అసోసియేషన్ ప్రతినిధులు నాగరాజ్, శ్రవణ్‌కుమార్, రాంచందర్, వీరమల్లేష్, భాస్కర్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఉమేష్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊట్కూరు, చిన్నపొర్ల గ్రామాల్లో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఊట్కూరు, చిన్నపొర్ల, పెద్దపొర్ల, పులిమామిడి, పెద్దజట్రం తదితర గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే బిజ్వార్‌లో రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో గోమాత పూజను చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వేణుగోపాలచారి గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు సుధాకర్ రెడ్డి, నర్సింహ, డి కృష్ణయ్య, శివారెడ్డి, ఓంకార్, రామలింగంగౌడ్, రామాంజనేయులు, మాణిక్యమ్మ చిన్నపొర్ల సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు నర్సింగప్ప, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్, ప్రశాంత్, అంబురావు, భీంరాజు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో సోమవారం భక్తులు తమ పుణ్యస్నానాలను ఆచరించారు. అదే విధంగా కృష్ణా, తంగిడిలోని పుష్కర ఘాట్‌లలో కూడా ఉదయం నుంచే భక్తులు నదిస్నానానికి తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

మరికల్: సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలో ఇంటిముందు వేసిన ముగ్గులు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.

మద్దూరు: మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ఉదయాన్నే ఇళ్ల ముందు మహిళలు, యువతులు, ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఉంచారు. మండలంలోని ఆయాగ్రామాల్లో మంగళవారం కనుమ పండగను నిర్వహించారు.

దామరగిద్ద: మండలంలోని సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఇళ్ల ముందు మహిళలు, ముగ్గులువేసి గొబ్బెమ్మలను ఉంచారు.



ఊట్కూర్‌లో గోపూజలో పాల్గొన్న భక్తులు



కోస్గిలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



దామరగిద్దలో ..

శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు



శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్పస్వాములు

నారాయణపేట రూరల్ : పట్టణం, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు మంగళవారం శబరిమలకు తరలివెళ్లారు. 41రోజులపాటు నిష్ఠతో దీక్షను పూర్తిచేసి అయ్యప్ప సన్నిధానంలో మాలా విరమణకు బయలుదేరారు. ఈ మేరకు యాద్గీర్‌రోడ్డులోని ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, అర్చన, హారతి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు లయన్స్‌క్లబ్ కోషాధికారి రవికుమా ర్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకుఅన్నదానం చేశారు.

ఇంటింటికీ అయోధ్య అక్షతల పంపిణీ



మక్తల్‌లో అక్షతలను పంపిణీచేస్తున్న భక్తులు



మాగనూర్‌లో ..

మక్తల్: మండలంలోని మంగళవారం చిట్యాలలో అయోధ్య అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ మేరకు.. దేవాలయంలో ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 22న రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అక్షతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జానకి, మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని మద్దూరు, దమ్‌గాన్‌పూర్, చెన్నారెడ్డిపల్లి, నిడ్జింత, కొత్తపల్లి, భూనీడ్, పల్లెర్ల, నందిపాడ్, రెనివట్ల తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటికీ అక్షతల పంపిణీ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్, హిందువాహిని, విహెచ్‌పీ, గ్రామపెద్దలు అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేశారు.

మాగనూర్: అయోధ్యలోని శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికీ అక్షతలను పంపిణీ కార్యక్రమం ఆయాగ్రామాల్లో గ్రామ పెద్దలు స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికీ అక్షతలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

దామరగిద్ద: సంక్రాంతి పర్వదినం సందర్భంగా పండగతో పాటు అయోధ్య ఉత్సవాల్లో భాగంగా ఈ సంక్రాంతి ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ రాముడి అక్షతలను పంపిణీ చేశారు.

క్రాప్ హాలీ డే పేరుతో నీటిని తరలించే కుట్ర

అమరచింత: దిగువ ఆయకట్టు రైతులకు సాగు నీటిని విడుదల చేయాలని ఇవ్వాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించడం ఎంత వరకు సమంజసమని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు అన్నారు. మంగళవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జూరాల ఆయకట్టు రైతుల బాధలను ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు యాసంగిలో సాగు నీరు ఇవ్వలేమని ఆయకట్టుకు క్రాప్ హాలీడే ప్రకటించిన ప్రభుత్వం.. ప్రస్తుతం దిగువ ఆయకట్టు రైతులకు సాగునీరు అవసరం అంటూ నీటిని తరలించుకుని పోవాలన్న డ్రామాలు ఇక్కపై ఎగువ ఆయకట్టు రైతులు సాగనివ్వరన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి నిరంజన్ రెడ్డి జూరాల నుంచి నీటిని అక్రమంగా తరలించుకుని వెళ్తున్న సందర్భంలో మక్తల్ నియోజక బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా నీటి తరలింపు మాత్రం ఆగట్లేదన్నారు. మక్తల్ నియోజకవర్గంలోనే కృష్ణానది అధికంగా ప్రవహిస్తున్నా ఈప్రాంత ప్రజలకు సాగు నీటి కష్టాలు తప్పడం లేదని అసహనం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు దిగువ ప్రాంతాలైన వనపర్తి, వీపనగండ్ల, కొల్లాపూర్‌లకు సాగునీటిని యాసంగి సాగు కోసమే తరలించుకుని వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇకనైనా మంత్రి జూపల్లి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ కార్యదర్శి దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వాటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేర్వరాజు

నేడు కంటివైద్య శిబిరం

ఆత్మకూర్: కందూరు రాంరెడ్డి కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తిప్పుడంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శరత్, ఎన్సీఓ దేవేంద్రం, హెల్త్‌సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరంలో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి కావాల్సిసిన మందులను ఇవ్వడంతో పాటు ఆపరేషన్లు అవసరమయ్యే వారికి ఉచిత రవాణా, భోజన వసతి కల్పించి చికిత్స అందిస్తారన్నారన్నారు.

గ్రామీణ క్రీడల్లో రాణించాలి



మరికల్: మండలంలోని అప్పంపల్లిలో మంగళవారం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, తదితర పోటీలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో అనిల్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మద్దూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొత్తపల్లి మండల కేంద్రంలో ఉద్యోగులు, గ్రామస్తులు, కలిసి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. కొత్తపల్లి, భూనీడ్, గొకుల్‌నగర్, తదితర గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. దాదాపు 10టీం ఈ పోటీలో పాల్గొన్నట్లు నిర్వాహకులు విశ్రాంత ఆర్మీ ఉద్యోగి శ్రీనివాస్ తెలిపారు. పండగ సమయాల్లో సొంత ఊరిలో ఇలాంటి పోటీలు నిర్వహించడంతో స్నేహ భావంతోపాటు, శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కల్గుతుందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నీలారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్, రాములు, విష్ణు, పిజికల్ డైరెక్టర్స్ రాము, వెంకట్, భాస్కర్, సాగర్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



ఊట్కూరు: మండలంలోని తిప్పరాసిపల్లిలో 4రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. మొదటి బహుమతి సత్యనారాయణ జట్టుకు రూ.10వేల నగదు, ద్వితీయ బహుమతి మురళీధర్‌రెడ్డి జట్టుకు రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, రవికుమార్, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: క్రీడల్లో గెలుపు ఓటములు జీవిత పాఠాలుగా మలుచుకోవాలని క్రికెట్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ గోపాల్, కాంగ్రెస్ యువనాయుడు మైపాల్‌రెడ్డి అన్నారు. సంకాంత్రి పండగ సందర్భంగా స్థానిక క్రీడాకారులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు 22న రామాలయంలో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ రఘు, పవన్‌కుమార్‌రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

పౌరాణిక నాటకాలను ఆదరించాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఊట్కూరు: పౌరాణిక నాటకాలను ఆదరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మల్లేపల్లిలో పౌరాణిక నాటకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళలు అంతరిస్తున్న తరుణంలో యువకులు గ్రామంలో పౌరాణిక నాటకం ప్రదర్శించడం సంతోషించదగ్గ విషయమన్నారు. నాటకాల ద్వారా సామాజిక స్పృహ కలుగుతుందని, దైవచింతన పెరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, నాయకులు కతలప్ప,మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తసేకరణపై అవగాహన



మాట్లాడుతున్న కమిషనర్ శశిధర్

కోస్గి: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 20నుంచి వచ్చేనెల 3వరకు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డు అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో ఈ కార్యక్రమంపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలను వివరించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఆయావార్డుల అధికారులు తమ పరిధిలోని కాలనీలో పారిశుద్ధ్య చర్యలతోపాటు చెత్తసేకరణ, తడి, పొడి చెత్తవేరు చేసేవిధానం, కంపోస్టు ఎరువుల తయారి అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారంకోసం నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శంకర్‌నాయక్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని గూడ్స్ ఆటోలకు సంబంధించి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత 18ఏళ్లుగా కొనసాగుతున్న ఊట్కూర్ నర్సింహను మరోసారి అధ్యక్షుడిగా ఎంపికచేశారు. కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా బాలు, కార్యదర్శిగా సయ్యద్‌అలీ, కోషాధికారిగా విజయ్, మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా జిన్నా, భీమ్, సుధాకర్‌రెడ్డి, అన్వేష్, హజారి ఖాజా ఎంపికయ్యారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కోస్గి: పట్టణాలకే పరిమితమైన ఆటలపోటీలు పల్లెల్లో సైతం క్రీడాభిమానులు పెరగడంతో నేడు గ్రామీణ స్థాయిలో సైతం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పలు సంఘాల నాయకులు అన్నారు. గుండుమాల్ మండల పరిధిలోని బలభద్రాయపల్లిలో యువకులు సంక్రాంతి సందర్భంగా బీపీఎస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువకులు రాఘవేందర్‌గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాషాయధ్వజాలతో అలంకరించాలి



సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

నారాయణపేట రూరల్: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్ దళ్‌తో పాటు పలు యువజన సంఘాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు తమతమ అభిప్రాయాలను తెలియజేస్తూ ఉత్సవాల నిర్వహణపై సలహాలు, సూచలను అందజేశారు. అనంతరం అందరు కలిసి సమిష్ఠిగా నిర్ణయాలు తీసుకుని ఏకగ్రీవంగా అమోదించారు. ముఖ్యంగా పట్టణ కూడళ్లు, రహదారులతోపాటు ప్రతీ ఇంటిపై కాషాయధ్వజాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం అందరికి తెలిసేవిధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 20 శనివారం అన్ని ఆలయాలను శుభ్రం చేయాలని, 21న ఉదయం 9గంటలకు అయ్యప్పస్వామి ఆలయం నుంచి శక్తిపీఠం వరకు బైక్‌ర్యాలీ చేపట్టాలని నిర్ణయించారు. కరసేవకులకు సన్మానం చేపట్టాలని తీర్మానించారు. దేవాలయాల్లో భజనలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమ వీక్షణకు పెద్ద తెరలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తున్న ఎస్‌ఐ నరేందర్

ఆత్మకూర్: పట్టణంలోని గాంధీచౌక్‌లో ఎస్‌ఐ నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అలాగే వాహనదారుల హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సులు పరిశీలించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, తాగి డ్రైవింగ్ చేయరాదని వహనదారులకు సూచించారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్‌పోటీలు ముగిశాయి. మన ఊరు – మన ఆటలు కార్యక్రమంలో భాగంగా గ్రామ యువత ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండగా, అదే క్రమంలో ఈ ఏడాది సైతం పోటీలు ఏర్పాటుచేసి విజేతలకు బహుమతులు అందజేశారు. రవి, హరీష్ గౌడ్, లక్ష్మణ్, కోట్ల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.